


అచ్చం యిలాంటి విలన్లు వున్నారు. ముసలి హీరో ఒగర్చుతూనే అందర్నీ సునాయాసంగా తన్నేశాడు. కాని మాంఛి వయసులో వున్న నేను....?!

"ఆడికి సాయపడ్డ వాడ్నొక్కొక్కడినీ పుట్ బాలాడతావా?" అంటూ ఒకడు పళ్ళు పటపట లాడించి, నా కాలరు పట్టుకుని, బొటనవ్రేలు తొక్కిపట్టి, బుల్ వర్కర్ సాగదీసినట్టు పైకి సాగదీశాడు.

నాకేదో మాట్లాడాలని వుందిగానీ, గొంతు పెగలల్లేదు.

"అంత మొనగాడివా? పద, ఆడుకుందాం" అని గుమ్మంవైపు ఒక్కతోపు తోశాడు నన్ను. మరొకడు బాస్కెట్ బాల్ అందుకున్నట్టు నన్ను అందుకుని (ఐ థింక్ హిమ్ - నెస్ చాప్), నోరునొక్కేసి, కార్లోకి తోసేశాడు (ఇడియట్).

"ఎక్కడికీ?" అన్నాను బెదురుగా, కార్లో కూర్చున్నవాడితో.

"నోర్మయ్" అన్నాడు వాడు తాపీగా, అతిమర్యాదగా.

"అలాగే - రూముకి తాళం వేసి వచ్చేస్తాను" అన్నాను నేను యింకా మర్యాదగా.

"నీ సామానంతా కార్లోకి జేర్చాక మా వాళ్ళు చేసార్లే ఆ పని"

నా సామానంతా కార్లో పడేసి, నా రూంలో ముందర దూరిన దొంగగాడి మొహాన ఓ రూపాయి విసిరి (ఇది చాలా అన్యాయం), అసలు దొంగలొచ్చి కారెక్కారు.

కారు స్టార్టయింది.

"ఎక్కడికీ?" అన్నాను.

"నోర్మయ్" అన్నారు అంతా ఒక్కసారే- కోరస్ గాయకుల్లా.

"నా కేడుపొస్తోంది" అన్నాను జీరబోతూన్న స్వరంతో.

"ఏడ్చేయ్- కాని సప్పుడినిపిత్తే గొంతు గిలేత్తాను" అన్నాడు ఆకురాయిలాంటి గెడ్డం వున్నవాడు.

గెడ్డంవున్న వాళ్ళనుచూస్తే మహచిరాకు నాకు. పైగా అసహ్యం. వాళ్ళతో నాకున్న పరిచయం ఎంత తక్కువైనాసరే. గెడ్డం గీయించుకోమని నిర్మొహమాటంగా చెప్పేస్తాను.

గెడ్డం వాడికి సలహా యిచ్చే ముందు వాడితో స్నేహం చేయడం మంచిదని పించి, "గ్లాడ్ టు మీట్యూ" అన్నాను చెయ్యిచాపి- ఆ వెధవ చెయ్యి కలపకపోతే వాడియిష్టం- కానీ వాడేం చేశాడో తెల్సా- సిగరెట్టు అంటించుకోవడానికి వెలిగించిన అగ్గిపుల్లని మంటతోసహా నా చేతిలో పడేశాడు. చంపేద్దామన్నంత కోపం వచ్చింది గాని.... కంట్రోల్ చేసుకున్నాను.

మరో నిముషం గడిచింది.

ఉండబట్టలేక, వాణ్ని నెమ్మదిగా తట్టి, "ఆ గెడ్డం ఏవిటయ్యా, బూచాడులాగ? గీయించుకోకూడదూ?" అన్నాను.

అంతేనండి!

"ఏ....య్" అని 'టవరింగ్ ఇన్ ఫెర్నో'లో వందో అంతస్థునుంచి క్రిందపడుతూన్నవాడిలా పెడబొబ్బపెటి, వీలయినంత పైకెగిరి నామీదపడి, వాడి ఆకురాయిలాంటి గెడ్డంతో నా మొహం అంతా పావుగంటసేపు దద్దుర్లొచ్చేలా రుద్దిపారేశాడు- వాడి మొహంమండా!

"సలహాలకిది సరైన సమయంకాదులే" అనుకుని వూరుకున్నాను.

మరో నిముషం నిశ్శబ్దంగా గడిచింది.

డ్రైవింగ్ చేస్తూన్న వాడెందుకో నా కళ్ళకు అందర్లోకీ మంచివాడిలా కనిపించాడు. "ఎక్కడకు పోతున్నాం డ్రైవర్ భాయ్-మనం?" అన్నాను వాడితో.

"వల్లకాట్లోకి" అన్నాడు వాడు, అద్దంలోంచి నావైపు చూస్తూ.

"ఓహో" అని పైకి అని, 'ఓర్నీ గీరతగలెట్టా' అని స్వగతంగా అనుకున్నాను.

మరో రెండు నిముషాలు గడిచాయి

"ఆ కిటికీ దగ్గర సీటిస్తావా నాకు?" అన్నాను గళ్ళచొక్కా వాడితో.

"నోర్మూస్తావా లేదా?" అన్నాడు వాడు.

"నోర్మూస్తాను" అన్నాను నేను ధైర్యంగా.


దెబ్బతో నోరు మూసుకున్నాడు వాడు.


నవ్వొచ్చి, నవ్వేశాను గట్టిగా.

అయోమయంగా మొహామొహాలు చూసుకున్నారు వాళ్ళు.

క్రొత్తగా కట్టిన కాలనీ లోంచి కారు నడుస్తూండగా ఒకసారి గట్టిగా ఆవులించి, "బాగా పెరిగిపోయింది వూరు. ఏడాది క్రిందట యిక్కడంతా శ్మశానంలా వుండేది" అన్నాను ప్రయాణీకుడి ఫక్కీలో.

నా నోరు తెరిచి అమాంతం ఏదో గుడ్డ






ప్రతీ అసలైన విల్స్ గోల్డ్ ఫ్లేక్ సిగరెట్‌పై ఉంటుంది డబ్ల్యూ. డి. అండ్ హెచ్. ఒ. విల్స్

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం  STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

## వధువు కావలెను

26 సం॥ల వయస్సు కలిగి, కమ్మ కులానికి చెంది యు.ఎస్.ఎ. గ్రీన్ కార్డు కలిగి వుండి విదేశాలలో స్వంత వ్యాపారం చేయుచున్న యువకునకు అదే కులానికి చెంది పొడవు. ఎరుపు, అందము కలిగి గ్రాడ్యుయేట్ అయిన వధువు కావలెను. తల్లిదండ్రులు భాగ్యవంతులై వుండాలి.

బాక్స్ నెం. 1115.
C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ–10.



ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మాప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

**RUPANTAR BHAVAN (U C)**
**P. o Katrasarai (Gaya)**



ఉచితము ! ఉచితము !

## తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)



## దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు,హెర్నియా. చర్మవ్యాధులకు పోస్టుద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1,బ్రాడీపేట, గుంటూరు-2
బ్రాంచీలు: 26,నార్త్‌బోగ్‌రోడ్, మద్రాసు-17.
మార్వాడిగుడివద్ద, తెనాలి.


కుక్కేశాడు గెడ్డం వెధవ. పైగా, "ఇప్పుడు గాన్నువ్వు నోరుమ్మయ్యావు" అన్నాడు కూడా.

మరో నిముషం గడిచాక డ్రైవింగు చేస్తూన్నవాడు ఏదో గుర్తొచ్చినట్లు చటుక్కున వెనక్కితిరిగి, మిగిలిన వెధవలకి ఏదో సంజ్ఞ చేశాడు నా కళ్ళను చూపిస్తూ. వాళ్ళు నాలికలు కరుచుకుని అటూయిటూ చూసి అమాంతం నా చొక్కాని పర్రున చింపి, నా కళ్ళకు గంతలు కట్టేశారు. అంతా చీకటి గాఢాంధకారం- ఏమీ కనిపించడంలేదు. ఆ విషయమే వాళ్ళకు చెబుదామంటే నోట్లో దవడలు మండిపోయేలా నాలుగు తాన్ల గుడ్డ కుక్కేశారయ్యె.

అక్కడ్నుంచి కారు యెన్ని వంకర్లు తిరుగుతోందో మనసులోనే నోట చేసుకోసాగాను. సరిగ్గా పదిహేను వంకరు లేక మలుపులు తిరిగింది. ఏడుసార్లు ఎడమవైపుకి, ఎనిమిదిసార్లు కుడివైపుకి. దొంగలు గుహలోకి నన్ను తీసుకుపోతున్నారన్నమాట. అక్కడ సినిమాల్లో లాగ దొంగల నాయకుడు ఎత్తైన కుర్చీమీద కూర్చుని వుంటాడు. వాడి వెనుకగా లైట్లు మిణుకు మిణుకు మంటూంటాయి. వాడికి నున్నటి గుండుండొచ్చు. కాకపోతే పెద్దటోపీ, నలకళ్ళజోడూ, లాంగ్‌కోటూ వుండొచ్చు. ఎడాపెడా ఆడ, మగ దొంగ పీనుగులు తుపాకులు బారెట్టినిల్చుంటారు.

కారేదో పెద్ద కాంపౌండులోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. నా నోట్లోంచి గుడ్డని లాగేశారు కాని, నోరు ముయ్యటంకూడా చాలా కష్టమయింది. దవడలు బిగుసుకుపోయాయి. కారాగ్గానే తలుపుతెరచి, బయటకు ఒక్క గెంటు గెంటారు నన్ను.

"నెమ్మది నెమ్మది" అని హెచ్చరించాను.

కార్టూన్ కవిత :

## యుగాల తేడా

అప్పు డెప్పుడో సీతని
అపహరించాడు
నిశాచరుడు—



ఇప్పుడేమో సీతల్ని
చెరిచేస్తున్నాడు
నిషాచరుడు—

—నీలాప్రియ


నా చెయ్యి పట్టుకుని బరబర మెట్లపైకి ఈడ్చుకుపోసాగారు. "నా సామానేం జేశారోయ్ ?" అన్నాను.

నడ్డిమీద తన్నేడెవడో.

"సర్లే. తర్వాత మాట్లాడదాం" అని వూరుకున్నాను. ఆ తర్వాత 'మర్యాద తెలియని ఈ వెధవలతో ఏమిటి. వీళ్ళ బాస్‌తో మాట్లాడాలి' అని కూడా అనుకున్నాను.

కొంతసేపు ఈడ్చి, ఒక చోట ఆగి, నా కళ్ళకు గంతలు విప్పారు.

ఓ రెండు నిముషాలదాకా కళ్ళకు అంతా పిచ్చిగీతలుగా కనిపించింది. కళ్ళు



నలుముకుని, చుట్టూ చూసి ఆశ్చర్య పోయాను.

అది ఒక అతి సామాన్యమైనగది. అఫ్ కోర్స్-గోడలకు రంగులు అందంగా వున్నాయి. వాటికి పటాలుగాని, క్యాలండర్లుగాని లేకుండా బోసిగా వున్నాయి.

గుమ్మానికి యెదురుగా ఓ చిన్న సోఫా. సోఫాలో లుంగీ వొక్కటీ చుట్టబెట్టుకున్న అరవై సంవత్సరాల మనిషి. అతనుకూడా అతి సామాన్యంగానే వున్నాడు. పెద్ద మందువాలాంటి బట్టతల, చిన్నకళ్ళు, జీడిమామిడి పండులాంటి ముక్కు, పేద్ద మీసాలు, బోర్లించిన డేగిశాలాంటి బొజ్జ.

---

**ఔను నిజం!**

సగటున ఫ్రాన్స్ నివాసి ఏడాదికి 130 లీటర్ల ద్రాక్ష సారాయి సేవిస్తాడు.

---

బొజ్జనిచూస్తూ కిసుక్కున నవ్వి. చెయ్యి అడ్డుపెట్టుకుని కంట్రోల్ చేసుకున్నాను.

దొంగ వెధవలందరూ అతి వినయంగా చేతులు కట్టుకుని, నా గురించి అంతా ఆ వ్యక్తికి విన్నవించుకుని, నా సామానొక్కటొక్కటే అతగాడికి చూపించసాగారు- టు ఇన్ వన్ టేప్‌రికార్డర్, ఎలెక్ట్రానిక్ గడియారం, ఆటోమేటిక్ రిస్ట్‌వాచి, బంగారం వుంగరం, ఇస్త్రీపెట్టి, టెరికాట్ బట్టలు, వెండి కంచం, మరచెంబు, బనారస్ కాజాలతో నిండుగావున్న టిఫిన్ క్యారియరు, నిన్న తీసుకున్న జీతంతో బరువుగా వున్న పర్సు....అన్నీ చూపించాక, బక్క దొంగ వెధవని నేను బెదిరించిన సంగతీ, అందర్నీ తంతానన్న సంగతీ కూడా చెప్పేసి. "మీరేం సెయ్యమంటే అది సేసేతాం సార్, ఈడ్ని" అన్నాడు.

నావైపోసారి చురచురా చూసి, "ఏంవోయ్ - ఏంవిటి సంగతి?" అన్నాడు బొజ్జబాబు తలెగరేసూ.

"సంగతు లేంవున్నాయి? ఏమీలేవు" అన్నాన్నేను అతిసామాన్యంగా. ఆతర్వాత


రీటా తో కేశ సంపద



జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తీ, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి.

రీటా వాడి. మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

**రీటా**

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును




స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది.

లేచి. సోఫామీద కూర్చుని, దర్జాగా కాలు మీద కాలేసుకోబోయాను.

గెడ్డంగాడు గొడ్డలిలాంటి చేత్తో నా మెడ మీద ఒక్క-టేశాడు. ఆ దెబ్బకి తలవంచి, బొజ్జారావు బొజ్జని గొత్తెపొట్లెల్లా ఢీ కొన్నాను.

"అమ్మా" అన్నాడు బొజ్జారావుబాధగా.

అంతే!

వరుసు దులిపినట్లు, దూది ఏకినట్లు, బస్తా కుదేసినట్లు.... ఒ హ చే వి౦ టి.... అనేక రకాలుగా నా శరీరంమీద తమ బల ప్రదర్శన చూపించారు దొంగ గాళ్ళందరూ.

* * *

నాకు మెలకువ వచ్చేసరికి ఫుట్‌పాత్ మీదున్నాను. మా రూముకి దగ్గర్లో నే పడేసి పోయారు. ఇదొక్క-టే వాళ్ళు చేసిన మంచిపని. చెయ్యి కదపాలన్నా కూడా శక్తిలేదు. ఎలా లేచానో తంటాలుపడి లేచి నిల్చున్నా. 'అసలా దొంగ వెధవ మొదట్లో అంతగా ప్రాధేయ పడ్డప్పుడు పదిలెయ్యాల్సింది. హీరోలా ప్రవర్తించబోయేసరికి బోల్తాపడ్డాను. ఇదుగో ఈ బహుమతులు లభించాయి. అమ్మా.. అమ్మా అబ్బా....' అనుకుంటూ బరువుగా అడుగులు వేస్తూ రూమువైపు బయలుదేరాను.

"పోలీసు రిపోర్టిస్తేనో" అనిపించింది చటుక్కు-న.

కానీ, "జరిగిన సన్మానం చాలదా" అనిపించింది వెంటనే.

మళ్ళీ, "ఊరుకుంటేకాదు దొంగ వెధవల స్థావరానికి దారి మెదళ్లో రికార్డయిపోయింది కదా - పోలీసోళ్ళకు చెప్తే ఆ యింటి మీద రైడ్ చేసి, వెధవల తాటలు వలిచి ఎండేస్తారు" అనిపించింది. 'ఓకే' అనుకుంటూ ఫర్లాంగు దూరంలో వున్న పోలీస్ స్టేషన్‌కి కాళ్ళీడ్చుకుంటూ, అతి కష్టంమీద గంటసేపటికి చేరగలిగాను.

నా అవతారంచూసి, జాలిపడ్డాడు పోలీసాఫీసరు.

చెంబుడు మంచినీళ్ళిప్పించి, సంగతేవిటన్నాడు.

భయపడక్క-రలేదని, ఎటువంటి సహాయం కావలసినా తను చేస్తానని అన్నాడు.

'ఓ పోలీసాడితో నా ఒళ్ళు పట్టిస్తావా?' అని అడుగుదామనుకుని ఏమనుకుంటాడోనని మానేసి, జరిగినదంతా పూలు గుచ్చినట్లు చెప్పాను. మా రూంలో ఏం జరిగిందో, కారులో ఏం జరిగిందో, నా కళ్ళకు గంతలు కట్టాక కారు యెన్ని వంకర్లు (మలుపులు) తిరిగిందో, కారు ఏ రకం ప్రజలు నివసించే ఏరియాల గుండా పోయి వుండవచ్చునో, దొంగల నాయకుడి ఇంటికి గేటునుంచి లోపలికి ఎంత దూరం వుంటొచ్చునో, దొంగల నాయకుడి పోలికలు-అన్నీ క్షుణ్ణంగా వివరించి, 'మీకు రిపోర్టివ్వడం పౌరుడిగా నా బాధ్యత కదాని చెబుతున్నా. అంతే తలుచుకుంటే మా ఫ్రెండ్స్‌తో నేనే వాళ్ళని ఎటాక్ చేయగలను" అన్నాను.

పోలీసాఫీసరు మొహం ఎందుకో వివర్ణమయింది.

ముఖ్యంగా నేను దొంగల నాయకుడి బొజ్జ గురించి వర్ణిస్తూంటే మరీ చెంబుడు ఆముదం తాగినట్లు పెట్టాడు మొహం.

గబుక్కు-న డ్రాయరులాగి, ఒక న్యూస్ పేపరు తీసి. ఓ ఫొటో చూపిస్తూ, ఫొటో క్రింద వ్రాసివున్న విషయాన్ని చేత్తో కప్పిపెట్టి "ఇదుగో- ఈ ఫొటో చూడు. నువ్వు చూసిన దొంగల నాయకుడికి, ఈ వ్యక్తికి ఏమైనా పోలికలున్నాయా?" అన్నాడు అసహనంగా.

అంత నీరసంలోనూ నేను ఎగిరి గంతేసినంత పన్జేసి, "అచ్చం యిలానే వున్నాడు. అనుమానంలేదు- వీడే. మారు వేషంలోవున్నా నేను గుర్తుపట్టెయ్యగలను. ఈ ఫొటోలో పెడిమూతి వుందిగాని వాడికి బుర్రమీసాలున్నాయి బహుశా అంటించుకున్నాడేమోమరి తెలియదు. అన్నట్లు ఈ ఫొటోలో టోపీవుంది. నేను చూసినప్పుడు లేదు. అంతేతేడా. నిస్సందేహంగా వీడే"

మరు నిముషం ఆ పోలీసాఫీసరు నా కాలరు పట్టుకుని ప్రక్క-గదిలోకి ఈడ్చుకుపోయి తన రెక్క-లు నొప్పెట్టేంతగా లాఠీతో నన్ను పొడిచేశాడు అలా ఎంత సేపు కొట్టాడో చెప్పలేను - స్పృహతప్పిపోయింది నాకు.

.... .... .... ....

నన్ను లాకప్‌లో పెట్టి రెండు రోజులయింది.

లావుపాటి హేడ్డుగారు అలా వెళ్తూంటే నీరసంగా పిలిచాను—

"ఏరా?" అని కసురుతున్నట్లు ప్రశ్నించాడు హేడ్డు లేక హెడ్ (లేనిమనిషి).

"నన్నెందుకు లాకప్‌లో పెట్టారో దయచేసి చెప్తా(వు)రా?"

"ఓహో- కారణంకూడా చెప్పాలేం?"

"కారణంకూడా చెప్పకుండా కొట్టడం. లాకప్‌లో పెట్టడం ఏం న్యాయం? (ఏం రోగం?)" అన్నాను.

"కారణం తెలుసుకోవాలనుందా?"— మళ్ళీ అదే పిచ్చిప్రశ్న.

"(అదేకదరా చవటా అడుగుతున్నదీ) చెప్పండి బాబ్బాబు."

"నువ్వు గుర్తులు చెప్పిన మనిషి ఎవరో తెలుసా?" అని పురిమాడు.

"దొంగల నాయకుడిది"

"కాదు."

"మరి?!"

"గౌరవనీయులైన మంత్రిగారిది."

".... .... .... .... ...."


## తెలుగు పుస్తకాలు

| | |
|---|---|
| 150 కుటీర పరిశ్రమలు | రు. 10-00 |
| అతివినోద హాస్యకథలు | రు. 10-00 |
| కామసూత్రాలు | రు. 10-00 |
| దాంపత్య రహస్యాలు | రు. 10-00 |
| గర్భం-గర్భనిరోధం (బొమ్మలతో) | రు. 10-00 |
| ఇంగ్లీషు వైద్యం అన్ని రోగాలకి | రు. 25-00 |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

**ఉషా బుక్ సెంటర్,**
గాంధీనగరం, తాడేపల్లిగూడెం (A. P.)

ఉచితము! ఉచితము!


## తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మం మామూలు రంగు పొందును. ప్రచారం నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

Krishna Chandra Vaidaya (AJ)
P. o Katri Sarai (GAYA) INDIA

## బ్రహ్మాండమైన అవకాశం!

రూ. 180/-లు విలువగల ఆటోమేటిక్ మిషిన్‌చే పరీక్ష చేయబడిన 17 జ్యూయల్స్ వాతావరణ,నీటి మరియుగాలికి అనుకూలముగా యున్న వాచీ మీకు కేవలం రు 30/-లకే ఇవ్వబడుతుంది.మీ ఆర్డరు ఇంగ్లీషులో పంపండి అడ్వాన్సు అవసరంలేదు.



**FIJI ELECTRONICS (AW-19)**
**C-57, Nirmalpuri, Delhi-24.**


HLP
APBD
BOOKS FOR YOU
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ వారి
ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక
అనగనగా ఒక తెలుగు పాఠకుడు...
అతనికో కోరిక - నెలకి 10 రూ.లకి మించని ఖర్చుతో మంచి పుస్తకాలు కొనుక్కు చదవాలని - వాటితో తన యింట్లో స్వంతంగా ఒక చక్కటి గ్రంథాలయం పెట్టుకోవాలనే... ఆశ!
అంతలో స్వామి గ్రంథానంద సాక్షాత్కరించారు!
నాయనా! నీ కోరిక తీరటానికో బృహత్తర ప్రణాళిక ఉంది. అదియే ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ వారి ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక!
స్వామీ! దాని వివరాలు ఏమిటో సెలవిస్తారా?!
ప్రతి నెలా పదేసి రూపాయల చొప్పున 12 నెలల పాటు 120 రూపాయలు కట్టాలి!
కడితే..
నువ్వు కట్టే 120 రూ.లకి గాను 130 రూ.ల విలువ గల పుస్తకాలు + 28 రూ.ల విలువ చేసే 8 ఎమెస్కో పాకెట్ బుక్స్ ఉచితంగానూ + 2 రూ.ల విలువగల కేటలాగూ, ఇవన్నీ 6 దఫాలుగా (రెండేసి నెలలకోసారి) పోస్టు ఖర్చులు లేకుండా నీకు వస్తాయి!
మొదటి నెల చందా రూ.10 కట్టగానే 2 ఉచిత పుస్తకాలూ, 2000 పుస్తకాల వివరాల కేటలాగు రిజిస్టర్డ్ పోస్టులో అందుతాయి. అట్లాగే 3వ నెల, 5వ నెల, 7వ నెల, 9వ నెల ఇరవయ్యేసి రూ.ల పుస్తకాలూ + ఒక్కొక్క ఎమెస్కో పాకెట్ బుక్ ఉచితంగానూ అందుతూ ఉంటాయి. 12వ నెల 50 రూ.ల పుస్తకాలూ, 2 ఎమెస్కో పాకెట్ బుక్స్ ఉచితంగా లభిస్తాయి!
నువ్వు కట్టేదేమో 120 రూ.లు మాత్రమే! అదీ 12 తేలిక వాయిదాలలో!
నీకు వచ్చేవి | కలిసి వచ్చేది
నువ్వు కట్టే 120 రూ.లకు 130 రూ.ల పుస్తకాలు | రూ. 10.00
8 ఉచిత పుస్తకాలు | 28.00
పెద్ద కేటలాగు | 2.00
ఉచిత తపాలా సౌకర్యం | 15.00
రూ. 55.00
స్వామీ! ఏ కారణం చేతనో చందా కట్టడం మధ్యలో ఆపివేస్తేనో?
పైసా కూడా నష్టం ఉండదు. నువ్వు కట్టిన చందా విలువకు పుస్తకాలు వస్తాయి. కాకపోతే నీకు పంపిన ఉచిత పుస్తకాలు, నెల, రవాణా ఖర్చులు నీ చందా మొత్తంలోంచి మినహాయింప బడతాయి!
ఈ పథకం చాలా చాలా బాగుంది స్వామీ!
అయితే... ఇంకా ఆలస్యం దేనికి? వెంటనే ప్రక్క పేజీలోని కూపను పూర్తిచేసి పంపించు! దానితో నీ కోరిక తీరుతుంది!